# గోధూళి వేళ...

అది సాయం సమయం.

ఉదయం నుండి డ్యూటీ చేయడం వల్లనేమో సూర్యుని ప్రతాపం తగ్గిపోయింది. కిలకిల రావాలతో పక్షులు గూళ్ళు చేరుకుంటున్నాయి. ఆ సమయంలో ఓ అమ్మాయి కనిపించింది వేణుకు ఎదురింటి కిటికీలో. ఆమె అందాన్ని చూసి తట్టుకోలేనట్లు అతని కళ్ళు తళుక్కున మెరిసాయి. ఎదలో కోటి వీణలు ఒక్కసారిగా మ్రోగినట్లు, హృదయం ఝల్లుమంది. ఇదే ప్రారంభం ఈ కథకి.

ఆ అమ్మాయి కిటికీకి కర్టెన్ వేస్తోంది. అప్పుడే అరవిచ్చిన మందారంలా ఉందా అమ్మాయి. దొండపండులాంటి పెదాలు, ఎవరెస్టు శిఖర గొప్పదనాన్ని తెలిపే ముక్కు, ముద్దొచ్చే చెక్కిళ్ళు, కలువల్లాంటి కళ్ళు... ఆ రాత్రి మరి వేణుకు నిద్రపట్టలేదు. ఉదయం కాలేజికి బయలుదేరుతున్నాడన్న మాటే గానీ చూపంతా కిటికీ మీదే. ఎలాగో కాలేజ్ అయిందనిపించి ఇంటికి తిరగొచ్చాడు. గబ గబా డ్రస్ మార్చుకొని డాబామీదకొచ్చాడు.

ఎదురింటి డాబా మీద, ఆ అమ్మాయి కుర్చీలో కూర్చొని పుస్తకం డాబా గోడపై ఉంచుకొని తదేకంగా చదువుతోంది. ఆ అమ్మాయిని చూడడంతో వేణు ఆనందం రెట్టింపయింది. గబగబా క్రిందికి వెళ్ళి తనూ ఓ పుస్తకం తెచ్చుకొని ఆ అమ్మాయి కూర్చున్న భంగిమలోనే కూర్చుని చదువసాగాడు. చదువా! పాడా! జస్ట్ ఇమిటేషన్ అంతే! ఆ అమ్మాయి తనవంక చూస్తుందేమోనన్న ఆశ. అతని ఆశ అర్థగంట తర్వాత ఫలించింది. ఆ అమ్మాయి వేణుని చూసింది. కాస్త వింతగా చూసింది. అంతే! వేణు గబుక్కున చూపులు ప్రక్కకి తిప్పాడు. ఆ అమ్మాయి చిన్నగా తనలో తను నవ్వుకుంది.

• • • • •

వేణు రోజూ సాయంత్రం ఆ అమ్మాయిని చూస్తూ గడిపేస్తున్నాడు. ఓ రోజు ఆ అమ్మాయి పిలిచింది- "ఏమండీ! మీ పేరు తెలుసుకోవచ్చా?" మృదుమధురంగా ఉందా కంఠం. "వేణు" అన్నాడు పట్టలేనంత సంతోషం ఆపుకొని. "నా పేరు లావణ్య. ఇంటర్ ప్రయివేటుగా చదువుతున్నాను. మీరు?" అడిగింది. "డిగ్రీ" అన్నాడు. క్లుప్తంగా వేణు. ఇప్పుడతనికి ఏనుగెక్కినంత



సంబరంగా ఉంది. ఆ అమ్మాయి తనకు బాగా నచ్చడం, ఆ అమ్మాయి తనవంక చూస్తే చాలనుకొనే నన్ను తనను, తానే పలకరించడం, అన్నీ గమ్మత్తుగా జరిగిపోయాయి.

"ఏం పుస్తకం చదువుతున్నారు?" మరు నటి రోజు సాయంత్రం అడిగాడు వేణు ఆమెని. "భగవద్గీత" చెప్పింది లావణ్య. "భగవద్గీతా?" నిజంగానే ఆశ్చర్యపోయాడు వేణు. "అవును. మీరెప్పుడూ చదువలేదా?" అడిగింది ఆశ్చర్యంగా. "చదవడమంటే చదువలేదు, విన్నాను" చెప్పాడు వేణు. "రోజూ సాయంత్రం కొంచెంసేపు దీన్ని చదవడం నాకు అలవాటు. మీకో విషయం తెలుసా? దీన్ని ఆధారంగా చేసుకొనే మన న్యాయశాస్త్రాలు వ్రాశారు. దీని గురించి ఎన్ని పుస్తకాలు ఉన్నాయో తెలుసా మీకు. అసలు ఈ భగవద్గీత అనేది..."

"అంటే మీరిప్పుడు భగవద్గీత గొప్పతనం చెబుతారా— ఏమిటి?" అన్నాడు వేణు ఏడుపు మొహం పెట్టి. వేణు మొహం చూసి లావణ్య గలగలా నవ్వింది.

"మీరు నవ్వితే చాలా అందంగా ఉంటారు--" లావణ్య బుగ్గలు ఎర్రబడ్డాయి. వారిద్దరికీ ఇపుడు సాయంత్రమయితే చాలు, ఏదో తెలియని ఆనందం. సాయంత్రం కోసం ఉదయం నుండి ఎదురు చూసేవారు.

ఇక వేణు అయితే ఆమెను చూడకుండా ఉండలేని స్థితికొచ్చాడు. ఎవరో ఫ్రెండ్ చెప్పాడు వేణుకు- "ప్రేమంటే ఒకరిని విడిచి ఇంకొకరు ఉండలేకపోవడం కాదా" అని. వేణు చాలా గాఢంగా ప్రేమిస్తున్నాడిప్పుడు లావణ్యను. కానీ ఈ విషయం ఆ అమ్మాయికి చెప్పేంత ధైర్యం రాలేదింకా. అసలు వస్తుందా?

• • • • •

"ఈ రోజు ఏమిటింత ఆలస్యం?" అడిగింది లావణ్య వేణు డాబాపైకి రాగానే.

"కాలేజిలో ప్రాక్టికల్స్. అందుకే లేటయింది" చెప్పాడు వేణు. రోజూ వేణు డాబా మీదకొచ్చే సమయానికి డాబా మీది పిట్టగోడపై పుస్తకం పెట్టుకుని కుర్చీలో కూర్చుని చదువుతుంటుంది లావణ్య. వేణు వాళ్ళ నాన్న రోజూ ఎనిమిది గంటలకు పిలుస్తాడు క్రిందికి రమ్మని. అందుచేత వేణు ఎనిమిదికి క్రిందికి వెళ్ళిపోతాడు.

"రేపు సాయంత్రం అయిదు గంటలకు

మీరు మా ఇంటికి రావాలి'' చెప్పింది లావణ్య. ''ఎందుకో? ఏమన్నా పార్టీనా!'' అడిగాడు వేణు తమాషాగా. ''పార్టీ లాంటిదే. రేపు నా పుట్టినరోజు''చెప్పింది. ''నిజంగా?'' ఆనందంగా అడిగాడు. ''అవును. రేపు మీరు తప్పక రావాలి.'' వేణు ఆలోచనలు ఎక్కడికో



పరుగులెత్తాయి. ''రేపు లావణ్యకు మంచి ప్రజెంటేషన్ ఇవ్వాలి. అంతేకాదు! తన ప్రేమ విషయం కూడా రేపే చెప్పాలి. అవును! ప్రజెంటేషన్ ఏం కొనాలి?'' ఇదే ఆలోచనలతో రాత్రి ఎన్ని గంటలకు నిద్రపోయాడో తెలియలేదు తనకి.

● ● ● ●

సైప్ఁ అయిదయింది.

వేణు ప్రజెంటేషన్‌తో లావణ్య వాళ్ళింట్లోకి ప్రవేశించాడు. హాలంతా హడావిడిగా ఉంది. బంధువులతోనూ, స్నేహితులతోనూ ఇల్లు కళకళలాడుతోంది. హాలు నలుమూలలా పరికించి చూసాడు. లావణ్య కనబడలేదు.

''ఆంటీ! లావణ్య ఏదీ?'' అటుగా వెళ్తున్న వాళ్ళమ్మగారిని అడిగాడు.

''ఆ గదిలో ఉంది చూడు బాబూ!'' అంటూ ఓ గది చూపించి వెళ్ళిపోయింది. వేణు ఆ గదిలోకి అడుగుపెట్టాడు. గదిలో ఎవరో ఓ అమ్మాయి చక్రాల కుర్చీలో కూర్చొని తలదువ్వుకొంటోంది. ఆ గదిలో లావణ్య అతనికి కనబడలేదు. వెళ్ళబోతూ ఆ అమ్మాయిని అడిగాడు.

''ఏమండీ! లావణ్య...'' అతని గొంతు సగంలో ఆగిపోయింది.

''వేణు తనలో ఏదో కోరి స్నేహం చేసాడు. తను వికలాంగురాలినని తెలిసిన తర్వాత నా మొహం చూడడంలేదు. అతని అమాయకమైన మాటలు వెనుక ఇంతటి దురాలోచన ఉందా? మనిషికి మనిషికి మధ్య ఉండవలసిన బంధం కేవలం ఇదేనా?...'' పరిపరివిధాల పోతున్న మనసును అదుపులో పెట్టుకోడానికి గాను భగవద్గీత తెరిచింది. మొదటి పేజిలో ఒక ఉత్తరం ఉంది. ఇలా...

లావణ్యా!

మొన్నటి నా ప్రవర్తన నిన్నేమన్నా బాధపెట్టుంటే క్షమించు. తట్టుకోలేని నిజం చూసినందుకే అలా ప్రవర్తించాను. నీకు కాళ్ళు లేవని తెలిసి నేను నీతో మాట్లాడడం మానేసాను అనుకుంటున్నావు కదూ! అలోచన తప్పు. నిన్ను మొదటి రోజు చూసినప్పుడే అనుకున్నాను. నిన్ను మరవడం అసాధ్యమని, తరువాత నీ మనసు, ప్రవర్తన... అన్నీ చూసాను. నువ్వు నా మనసును ఎంతగానో

# ఎస్. మురళీధర్

ఆ... అ...మ్మా...యే...లా...వ...ణ్యా... కళ్ళ ముందు ఒక అగ్ని పర్వతం బ్రద్దలైన ఫీలింగ్. మెదడు పనిచేయడం మానేసింది క్షణకాలం.

''హలో! వేణు. సారీ! కొంచెం లేటయింది. హాల్లో కూర్చో వచ్చేస్తున్నాను'' ఆమె మాటలు వినిపించుకోకుండా అడిగాడు.

''లావణ్య! నీవు నడవలేవా? నీకు కాళ్ళు లేవా?'' గొంతు వణకడం స్పష్టంగా తెలుస్తోంది. ''అవును వేణూ! నాకు చిన్నప్పుడే పోలియో వచ్చి...'' చెవులు వినలేని మొరాయించాయి. చేతిలోని ప్రజెంటేషన్ నేలను తాకి భళ్ళున శబ్దమైంది.

● ● ● ● ●

రెండ్రోజుల నుండి వేణు వాళ్ళ డాబా ఖాళీగా వెక్కిరిస్తోంది. లావణ్య రోజూ సాయంత్రం వేణు కోసం చూస్తోంది. అతను కనబడడంలేదు. అతని అమాయకమైన మాటలు, చిలిపి చేష్టలు గుర్తొచ్చి చాలా కలవరపెట్టేవి. చివరికి ఆమెకు అర్థమైంది.

ఆకట్టుకున్నావు లావణ్యా! ఇది నిజం. నీతో ముఖాముఖిగా చెప్పలేక ఈ విధంగా తెలియబరుస్తున్నా,

"I Love You"

నీ
వేణు

అది చదివి లావణ్య మనసు ఆనందంతో నిండిపోయింది. ఎదురింటి డాబాపై వేణు తనని చూసి (ప్రేమగా) నవ్వుతున్నాడు. ఆ సమయానికి...

చంద్రుడు తన డ్యూటీ ప్రారంభించి చాలాసేపయింది. ●

## విచిత్రం

''మీరు నిర్మించే చిత్రానికి రెండు కేములు ఉపయోగిస్తున్నారా!... అంటే అంత భారీగా నిర్మిస్తున్నారా?''

''అవునండీ!... భారీగా పుష్ప హీరోయిన్ను గాలిలో తేలియాడే సీను తీయొద్దూ?...

''...?!?...''